W W W.EPAPER.MAHADAILY.COM
మహా పత్రిక
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం
11-1-2026







## సంక్రాంతి సందడి

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో సంక్రాంతి సందడ మొదలైంది. ముగ్గుల పోటీలు, పతంగుల పోటీలు, సరదా పందాలు. మొత్తం ఖమ్మం, భద్రాద్రి జిల్లాలోని పలు ప్రాంతాల్లో జోర్దార్ గా సంబురాలు మొదలయ్యాయి.

మహా నెట్ వర్క్



## మున్సిపల్ ఎన్నికల్లో

# గులాబీ జెండా ఎగరాలి



## ఉమ్మడి ఖమ్మం జిల్లా నేతలకు కేటీఆర్, హరీష్ రావు దిశా నిర్దేశం

హైదరాబాద్‌లో ఉమ్మడి ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ ముఖ్య నేతలతో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాజీ మంత్రి హరీష్ రావు శనివారం కీలక సమావేశం నిర్వహించారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ అనుసరించాల్సిన వ్యూహాలపై దిశానిర్దేశం చేశారు. క్షేత్రస్థాయి లో పార్టీ బలోపేతం, కార్యకర్తలకు అండగా ఉండటంపై చర్చ.కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని పిలుపు. ఈ సమావేశంలో పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి , భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రేగా కాంతారావు తదితరులు పాల్గొన్నారు.

ఖమ్మం, మహా

### సంక్రాంతి వేడుకల్లో ప్రియదర్శిని విద్యార్థుల సందడి

06

ప్రియదర్శిని డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో శనివారం సంక్రాంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో భాగంగా విద్యార్థినీ విద్యార్థుల కోసం పలు సాంస్కృతిక పోటీలు నిర్వహించగా విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేశారు.



### అంబరాన్ని అంటిన సంక్రాంతి సంబరాలు

**పెద్ద ఎత్తున పాల్గొన్న విద్యార్థినులు**

స్థానిక యూనివర్సల్ ఇంగ్లీష్ మీడియం విద్యాలయం నందు ముందస్తు సంక్రాంతి వేడుకలు పెద్ద ఎత్తున నిర్వహించారు. స్కూల్ కరస్పాండెంట్ ప్రసన్నన్ మాట్లాడుతూ భారత దేశ సంప్రదాయ పండుగలలో సంక్రాంతి పవిత్రమైన పండుగ.



07

### ఆరోగ్య సూత్రాలతో ఆకట్టుకున్న ముగ్గుల పోటీ

మండల పరిధిలోని గంగారం గ్రామం దాసరి వీరా రెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన సంక్రాంతి సంబరాలలో భాగంగా దాసరి వీరారెడ్డి జ్ఞాపకార్థం వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.



09

### బిట్స్ పిలాని యంగ్ అలుమ్ని అచీవర్స్ అవార్డు- 2026 అందుకున్న కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

ప్రపంచ స్థాయి విద్యా సంస్థ బిట్స్ పిలాని అందించే అత్యంత ప్రతిష్ఠాత్మకమైన యంగ్ అలమ్నస్ అచీవ్‌మెంట్ అవార్డ్స్ -2026 ను ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అందుకున్నారు.

03





## శివాలయాల్లో ప్రత్యేక పూజలు

**అశ్వారావుపేట, మహా:** సోమనాథ్ మహాదేవాలయ పునర్నిర్మాణానికి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా అశ్వారావుపేట మండలంలో కార్యక్రమాలు నిర్వహించారు. అశ్వారావుపేట బీజేపీ మండల అధ్యక్షుడు మెట్ట వెంకటేష్ ఆధ్వర్యంలో మండలంలోని శివాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సోమనాథ్ ఆలయ పునర్నిర్మాణం 1947లో ప్రారంభమై, 1951 మే 11న అప్పటి భారత రాష్ట్రపతి డాక్టర్ బాబూ రాజేంద్రప్రసాద్ చేతుల మీదుగా ప్రారంభమైందని తెలిపారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని మండలంలోని శివాలయాల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శులు పమిడి లక్ష్మీ నారాయణ, రాయుడు ఆంజనేయులు, మండల కార్యదర్శి మేడవరపు కృష్ణ చైతన్యతో పాటు జిల్లా నాయకులు సొలస పుష్కర్ కుమార్, బుడిపుటి శ్రీను, రావిక్రింది కుమార్ రాజా, జల్లిపల్లి ఫణి, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## సంక్రాంతి వేళ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**అశ్వారావుపేట, మహా :** సంక్రాంతి పండుగ సందర్భంగా ఊర్లకు ప్రయాణించే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అశ్వారావుపేట ఎస్ఐ యయాతి రాజు సూచించారు. ఈ మేరకు ఆయన ఒక ప్రెస్ నోట్ విడుదల చేశారు. పండుగల సమయంలో దొంగతనాలు, రోడ్డు ప్రమాదాలు వంటి అవాంఛనీయ సంఘటనలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని పేర్కొన్నారు. ప్రయాణ సమయంలో ఇళ్లను ఖాళీగా వదిలే వారు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, విలువైన వస్తువులను భద్రంగా ఉంచుకోవాలని సూచించారు. అలాగే ప్రయాణికులు రోడ్డు నిబంధనలు పాటించి జాగ్రత్తగా ప్రయాణించాలన్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా కోడిపందాలు, పేకాట వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడితే సంబంధిత వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ యయాతి రాజు హెచ్చరించారు. ప్రజలు పోలీసులకు సహకరించి శాంతియుతంగా పండుగలు జరుపుకోవాలని కోరారు.

## సూర్యాపేట తరలివెళ్లిన ఉద్యమకారులు



**నేలకొండపల్లి, మహా:** తెలంగాణ ఉద్యమకారుల డిమాండ్ల ను పరిష్కరించాలని చేపట్టిన చలో సూర్యాపేట కు నేలకొండపల్లి మండలం నుంచి భారీ ఎత్తున తరలివెళ్లారు. సూర్యాపేట లో జరిగే బహిరంగ సభ కు శనివారం మండల కేంద్రంలో వాహన ర్యాలీ ని తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ జిల్లా అధ్యక్షుడు మాదాసు శ్రీనివాసరావు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...ఉద్యమకారుల న్యాయమైన కోర్కెలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళన తీవ్రతం చేస్తామని హెచ్చరించారు. ఉద్యమకారుల పై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. సంక్షేమ బోర్డు ఏర్పాటులో నిర్లక్ష్యం ను సహించేది లేదని హెచ్చరించారు. ఉద్యమకారులకు స్థలం ఇంటి నిర్మాణం చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో వడ్డె జగన్, మందడి వెంకటేశ్వర్లు, తీగ రాములు, మేకల వెంకటేశ్వర్లు, కాకామాను' మల్లిఖార్జున్రావు, అంబటి వెంకటేశ్వర్లు, బోయిన రామనాథం, గుగులోత్ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# పేకాట స్థావరంపై మెరుపు దాడి

**అశ్వారావుపేట, మహా :** అశ్వారావుపేట మండలంలో అక్రమ పేకాట శిబిరంపై పోలీసులు అర్ధరాత్రి వేళ మెరుపు దాడి నిర్వహించారు. నమ్మదగిన సమాచారం అందగానే ఎస్ఐ యయాతి రాజు పోలీస్ సిబ్బందితో కలిసి శుక్రవారం రాత్రి నందమూరి కాలనీ శివారులో దాడి చేశారు. పేకాట సాగుతున్న శిబిరాన్ని గుర్తించిన పోలీసులు అక్కడ ఉన్న 08 మంది వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రూ.28,450 నగదు, 52 పేక ముక్కలను స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనలోని నిందితులపై కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. సమాచారంపై వెంటనే స్పందించి దాడి నిర్వహించిన ఎస్ఐ యయాతి రాజు ఆధ్వర్యంలో ఈ ఆపరేషన్ విజయవంతమైంది. అశ్వారావుపేట పరిధిలో అక్రమ కార్యకలాపాలకు తావు లేకుండా చర్యలు కొనసాగుతాయని పోలీసులు స్పష్టం చేశారు. ఈ దాడిలో పాల్గొన్న నరేష్, రామకృష్ణ, రాజేష్, రాంబాబులను అధికారులు అభినందించారు.

## గ్రామాన్ని సర్వతోముఖాభివృద్ధి చేసే బాధ్యత పాలకులపై ఉంది

**నేలకొండపల్లి, మహా:** గ్రామాన్ని సర్వతోముఖాభివృద్ధి చేసే బాధ్యత నూతన పాలకవర్గం పై ఉందని రిటైడ్ ఎస్.పి. డి.ఉదయ్కుమార్రెడ్డి సూచించారు. మండలం లోని రామచంద్రాపురంలో నూతన పాలకవర్గం ను శనివారం సన్మాన కార్యక్రమం ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...పంచాయతీలో ఉన్న వనరులను వినియోగించుకునేలా కార్యచరణ రూపొందించుకోవాలని అన్నారు. ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందేలా పాలకులు చూడాల్సిన అవసరం ఉందని అన్నారు. గ్రామాభివృద్ధిలో అన్ని రాజకీయ పార్టీల నాయకులు పాలుపంచుకోవాలన్నారు. ఎన్నికల వరకే రాజకీయాలు తప్ప... తరువతా గ్రామం కోసం ఐక్యంగా ముందుకు సాగాలని అన్నారు. తాను ఎక్కడ ఉన్నా... తన సొంత గ్రామం కోసం అభివృద్ధి లో భాగస్వామ్యులు గా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దుడ్డెల పవన్కుమార్, ఉప సర్పంచ్ పల్లెబోయిన మమత, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.





## ఎక్సైజ్ దాడులు

**నేలకొండపల్లి, మహా:** ఎక్సైజ్ సర్కిల్ లో అధికారులు జరిపిన దాడులలో ఇరువురు పై కేసు నమోదు చేశారు. నేలకొండపల్లి ఎక్సైజ్ సీఐ ఎస్.రమేష్ తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. నేలకొండపల్లి ఎక్సైజ్ సర్కిల్ లోని శంకరగిరి తండా లో శనివారం దాడులు నిర్వహించారు. ఈ దాడులలో 10 లీటర్ల సారా, 1 స్కూటీ, 1 మొబైల్ ను స్వాధీనం చేసుకున్నారు. ఇరువురుపై కేసు నమోదు చేశారు. వారిలో సూర్యాపేట జిల్లా, మోతె మండలం కు చెందిన వెంకటరమణ అనే బెల్లం వ్యాపారీ పరారీలో ఉన్నారు. పార్వతి అనే మహిళను అరెస్ట్ చేసినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా సీఐ సుంకరి రమేష్ మాట్లాడారు. ఎక్సైజ్ అధికారులు అక్రమ రవాణాదా రులను పట్టుకో వటానికి చర్యలు తీసుకుంటున్నప్పటికీ కొంత మంది సోషల్ మీడియా, కొన్ని పత్రికలలో తమకు వ్యతిరేకంగా వార్తలు వ్రాయటం దురదృష్టక ̆రమన్నారు. ఈ దాడులలో ఎస్సై లత, సిబ్బంది శ్రీనివాస్, సంపూర్ణ, బలరాం, వినిత్ తదితరులు పాల్గొన్నారు.

# కోరమండల్ గ్రోమోర్ వారి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం

## గ్రామ స్థాయి ముగ్గుల పోటీలు... విజేతలకు బహుమతులు ప్రధానం





**జూలూరుపాడు, మహా:** మండల పరిధిలోని కాకర్ల గ్రామ పంచాయతీ కార్యాలయంలో కోరమండల్ గ్రోమోర్ కంపెనీ వారి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం, గ్రామ స్థాయి ముగ్గుల పోటీలను శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ బానోత్ బుల్లి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కంపెనీ జోనల్ మేనేజర్ సుమన్ రెడ్డి మాట్లాడుతూ కాకర్ల గ్రామాన్ని మన గ్రోమోర్ గ్రామంగా ఎంపిక చేసినట్లు తెలిపారు. కంపెనీ తరఫున గ్రామంలోని రైతులకు నూతన వ్యవసాయ సాగు విధానం పై అవగాహన కల్పిస్తామని తెలిపారు. గ్రామంలోని వ్యవసాయ భూములలో మట్టి పరీక్షలు నిర్వహించి తదనుగుణంగా రైతులకు ఎరువుల వాడకంపై సూచనలు, సలహాలు ఇస్తామన్నారు. సంస్థ సి ఎస్ ఆర్ ఫండ్స్ ద్వారా గ్రామంలో డ్రింకింగ్ వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేస్తామన్నారు. అదే విధంగా గ్రామంలో ప్రజా అత్యవసర పనులను గుర్తించి పరిష్కరించడం, వైద్య శిబిరాలు నిర్వహించడం వంటి కార్యక్రమాలు గ్రామంలో కొనసాగుతాయని తెలిపారు. ముగ్గుల పోటీలలో గెలుపొందిన పోలూరి స్రవంతి, పోలూరి మీనా, చల్లా రేణుక కు బహుమతులు ప్రధానం చేశారు. సెంటర్ ఫర్ సైట్ వైద్య బృందం నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి గ్రామస్తుల నుండి విశేష స్పందన లభించింది. రోగులకు కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా కళ్ళజోళ్లను అందజేశారు. మన గ్రోమోర్ గ్రామంగా ఎంపిక చేసి, ప్రజా ప్రయోజన కార్యక్రమాలు చేపడుతున్న కోరమండల్ సంస్థ యాజమాన్యానికి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పొన్నెకంటి సతీష్ కుమార్, కళ్యాణపు ప్రసాద్, చీమలపాటి బిక్షం, చావా వెంకట రామారావు, ఉడత మోహనరావు, కూరపాటి కృష్ణయ్య, రాచబంటి వెంకట నరసయ్య, పంచాయతీ కార్యదర్శి నాని బాబు తోపాటు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





# పశు వైద్య శిబిరం ఏర్పాటు



**బూర్గంపహాడ్ మహా:** పశు వైద్య, పశుసంవర్ధక శాఖ మరియు డి ఎల్ డి ఏ, వైరా వారి సంయుక్త ఆధ్వర్యంలో శనివారం నాడు ఇరవెండి గ్రామశీలో ఉచిత గర్భకోశ వ్యాధుల పశు వైద్య శిబిరం మరియు గొర్రెలకి బొబ్బరోగం నివారణ టీకాలు నిర్వహించబడినది. ఈ శిబిరానికి సర్పంచ్ గుండి బాబురావు, ఉప సర్పంచ్ మహంకాళి రామారావు విచ్చేసి రైతులందరూ ఈ పశు వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. మొత్తం 45 పశువులకు గర్భకోశ వ్యాధుల చికిత్స నిర్వహించడం జరిగింది మరియు 520 గొర్రెలకు నట్టల నివారణ మందు మరియు బొబ్బ రోగం నివారణ టీకాలు పలు రకాల వ్యాధులకు చికిత్స చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పశు వైద్య కేంద్రం, సారపాక పశువైద్యాధికారి డాక్టర్ బాలకృష్ణ, లైవ్ స్టాక్ అసిస్టెంట్ వెంకన్న బాబు, గోపాలమిత్రలు నాగరాజు,నాగేశ్వరరావు మరియు గ్రామ రైతులు దాసరి నాగన్న, తాళ్లూరి పార్థు, రొట్టెల శ్రీను గ్రామ పెద్దలు తాళ్లూరి రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పశు వైద్యాధికారి గ్రామ ప్రజలకు పలు సలహాలు సూచనలు ఇచ్చారు. కృత్రిమ గర్భ ధారణ ద్వారా కేవలం ఆడదూడలు మాత్రమే పుడతాయి మరియు కృత్రిమ గర్భధారణ ద్వారా ఎటువంటి అపోహలకు తావు లేకుండా చూసుకోవాలి అని తెలిపారు. కావున రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

### బిట్స్ పిలాని యంగ్ అలుమ్ని అచీవర్స్

# అవార్డు- 2026 అందుకున్న కలెక్టర్ అనుదీప్

**ఖమ్మం ,మహా:** ప్రపంచ స్థాయి విద్యా సంస్థ బిట్స్ పిలాని అందించే అత్యంత ప్రతిష్ఠాత్మకమైన యంగ్ అలమ్నస్ అచీవ్‌మెంట్ అవార్డ్స్ -- 2026 ను ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అందుకున్నారు. శనివారం హైదరాబాద్ క్యాంపస్ బిట్స్ పిలాన్ ఇన్స్టిట్యూట్ నందు జరిగిన గ్లోబల్ సమ్మిట్ లో యంగ్ అలమ్నస్ అచీవ్‌మెంట్ అవార్డ్ 2026 ను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, రాష్ట్ర సమాచార, సాంకేతికత, ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్, పరిశ్రమలు, వాణిజ్యం, శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు చేతులమీదుగా అందుకున్నారు. యువ వయసులోనే పరిపాలనా రంగంలో అసాధారణ ప్రతిభను ప్రదర్శిస్తూ, ప్రజాసేవలో నూతన ఆలోచనలతో కూడిన పాలన అందిస్తున్నందుకు గాను ఈ అరుదైన గౌరవానికి ఆయనను ఎంపిక చేసినట్లు బిట్స్ పిలాని అలుమ్ని రిలేషన్స్ కమిటి అధికారికంగా ప్రకటించింది. దేశవ్యాప్తంగా మాత్రమే కాకుండా అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన బిట్స్ పిలాని ప్రతి సంవత్సరం అత్యంత కఠినమైన ఎంపిక ప్రక్రియ ద్వారా కొద్ది మంది అలుమ్నీలకే ఈ అవార్డును ప్రదానం చేస్తుంది. విద్యాభ్యాసం పూర్తయ్యాక తక్కువ కాలంలోనే తమ రంగాల్లో విశేష విజయాలు సాధించి, సంస్థకు గర్వకారణంగా నిలిచిన అలుమ్నీలను గుర్తించి ఈ అవార్డును బిట్స్ పిలాని వారు అందిస్తున్నారు.



# విద్యుత్ సమస్యల పరిష్కారానికి ప్రజాబాట

**మహా, దుమ్ముగూడెం:** విద్యుత్ సమస్యల పరిష్కారం చేయడానికి ప్రజాబాట కార్యక్రమాన్ని చేపడుతున్నామని దుమ్ముగూడెం విద్యుత్ శాఖ ఏఈ మోహన్ రెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని అంజుపాక పంచాయతీ జెడ్ వీరభద్రపురం గ్రామంలో ప్రజా బాటలో విద్యుత్ సమస్యలపై గ్రామస్తులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఏఈ మాట్లాడుతూ..ప్రజలు ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యల పరిష్కారానికి ప్రజా బాట కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అలాగే లో ఓల్టేజ్ సమస్యలు లూస్ వైర్లు విద్యుత్ సరఫరాలో అంతరాయం బిల్లులు ఎక్కువగా లేదా తక్కువగా రావడం వంటి సమస్యలపై వచ్చిన ప్రతి దరఖాస్తును పరిశీలించి తక్షణమే పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంజు భాక సర్పంచ్ కొమరం శాంతమ్మ, సీనియర్ లైన్ ఇన్స్పెక్టర్ నరసింహారావు, లైన్ మాన్ కృష్ణ, విద్యుత్ శాఖ సిబ్బంది పోడియం రమేష్,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.





## హద్దు దాటితే చట్టపరమైన చర్యలు తప్పవు

### ఎస్సై కిన్నెర రాజశేఖర్

**మహా దుమ్ముగూడెం:** సంక్రాంతి పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని హద్దులు దాటితే చట్టపరమైన చర్యలు తప్పవని ఎస్సై కిన్నెర రాజశేఖర్ హెచ్చరించారు. శనివారం మండల పరిధిలోని పలు దుకాణాల్లో తనిఖీ చేసి యాజమాన్‌తో మాట్లాడుతూ సంక్రాంతి పండుగ సందర్భంగా గాలిపటాలు ఎగరవేయడం ఆనందకరమైన సాంప్రదా యం అయినప్పటికీ పక్షులు మనుషులు ఇతర జీవరాశులకు ప్రాణాంతకరమైన చైనీస్ మంజ వినియోగం చట్టరీత్య నేరమని అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రజలందరూ సంక్రాంతి పండుగను ఆనందంగా జరుపుకోవాలని పతంగులు ఎగరేసే చిన్నారులు సాధారణ దారులు మాత్రమే వాడేలా చూసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# పోలీస్ పహారా మరింత పెంచుతాం

## ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్



**ఖమ్మం, మహా:** సంక్రాంతి పండుగకు ఊర్లకు వెళ్లేవారు తగిన జాగ్రత్త చర్యలు తీసుకోవాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. సంక్రాంతి పండుగ నేపథ్యంలో పోలీస్ పహారా మరింత పెంచుతున్నామని ఆయన తెలిపారు. దీనికి అనుగుణంగా ప్రజలు సైతం తమకు సహకరించాలని కోరారు. ఊరికి వెళ్లే ప్రజలు ఇంట్లో ఉన్న నగదు, బంగారు ఆభరణాలు విలువైన వస్తువులను తమ వెంట తీసుకుని వెళ్లాలని లేదా.. బ్యాంకు లాకర్ లో అయినా దాచి పెట్టుకోవాలని సూచించారు. దొంగతనాల నియంత్రణకు అన్ని చర్యలు చేపట్టామని, రాత్రి వేళల్లో వీధుల్లో పెట్రోలింగ్ ,బీట్ గస్తీ ముమ్మరంగా ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. దొంగతనాల నివారణకు రాత్రిపూట కాలనీలతో పాటు కమిషనరేట్ పరిధిలోని బస్టాండ్, ఆటో అడ్డా, రైల్వే స్టేషన్లను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని పోలీస్ అధికారులకు ఆదేశించామని తెలిపారు.

**పోలీసుల సూచనలు..**

- ఇంటికి తాళం వేసిన తర్వాత తాళం బయటకు కనిపించకుండా పరదా కప్పి ఉంచాలి. మెయిన్ డోర్ లోపల నుంచి లాక్ చేసి.. పక్క డోర్లకు తాళం వేయడం మంచిది.
- ఊరు వెళ్లేముందు ఇంట్లో బంగారు, వెండి, డబ్బు వంటి విలువైన వస్తువులను బీరువాలో పెట్టకూడదు. బ్యాక్ లాకర్లలో దాచుకోవడం మంచిది.
- విలువైన వస్తువులు, వ్యక్తిగత ఆర్థిక విషయాల సమాచారాన్ని ఇతరులతో పంచుకోవద్దు.
- బీరువా తాళాలు ఇంట్లో కప్ బోర్డులు లేదా ఇతర ప్రదేశాలలో ఉంచకూడదు.
- ఊరు వెళితే ఇంటి పక్కనవారికి, సంబంధిత పోలీసులకు సమాచారం అందించడం ద్వారా రాత్రి సమయాల్లో గస్తీ తిరగడానికి వచ్చినప్పుడు ఇంటి పై ప్రత్యేక శ్రద్ధ వహిస్తారు.
- రాత్రి సమయంలో ఏదైనా ఒక రూమ్ లో లైట్ వెలుగుతూనే ఉండేలా ఆన్ చేసి ఉంచాలి.
- అనుమానిత లేదా కొత్త వ్యక్తులు ఇంటి చుట్టూ తిరగడం కనిపిస్తే వెంటనే 100 కి ఫోన్ చేసి సమాచారం ఇవ్వండి.
- మీ మొబైల్ కి నోటిఫికేషన్ వచ్చేలా.. ఇంటికి సీసీ కెమెరా అమర్చుకోవాలి. ఇంటి బయట నాలుగు దిక్కులు కవర్ అయ్యేలా కెమెరాలు పెట్టాలి.
- స్థానిక పోలీస్ స్టేషన్ నంబర్‌ను తమ ఫోన్లలో ఉంచుకోవడం మంచిది
- చుట్టుప్రక్కల వారిని తమ ఇంటిని కనిపెట్టి ఉండమని చెప్పి వెళ్లడం, ఇంటికి సంబంధించిన సమాచారం ఎప్పటికప్పుడు తెలుసుకోవాలి.
- ఇంట్లో ఎవరైనా మహిళలు, వృద్దులు వద్దకు అపరిచితులు సమాచారం కావాలంటూ వస్తే నమ్మవద్దని చెప్పాలి.
- ప్రతి ఒక్కరు ఈ సూచనలను పాటించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు.

# సింగరేణిలో ఉచిత వైద్య శిబిరం విజయవంతం

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, మహా:** కొత్తగూడెం సింగరేణి ప్రధాన ఆసుపత్రిలో శనివారం ఏర్పాటు చేసిన ప్రత్యేక చెవి ముక్కు గొంతు వైద్య శిబిరం విజయవంతంగా ముగిసింది. సింగరేణి సంస్థలో పనిచేసే ఉద్యోగులు కాంట్రాక్టు కార్మికులు రిటైర్డ్ కార్మికులు వారి కుటుంబ సభ్యుల సంక్షేమంలో భాగంగా సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి సేవలు అందించినట్లుగా ఏఅబశ్రీశ్రీసిఅబశ్రీశ్రీఎంఅబశ్రీశ్రీఓ ఎం.ఉష తెలిపారు. సూపర్ స్పెషాలిటీ వైద్యం అందించాలనే ఉద్దేశంతో ఉద్యోగులు హైద్రాబాద్ కు వెళ్ళే అవసరం లేకుండా వారి సౌలభ్యం కొరకు హైద్రాబాద్ లో గల అన్నీ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల వారిచే స్థానిక సింగరేణి ఆసుపత్రులలోనే వైద్యం అందిస్తున్నామని పేర్కొన్నారు. ప్రతీ రెండవ నాలుగవ ఆదివారం సింగరేణి ప్రధాన ఆసుపత్రిలో సూపర్ స్పెషాలిటీ మెడికల్ క్యాంపులను నిర్వహించుకుంటున్నామని ఉద్యోగులు, కాంట్రాక్టు కార్మికులు, రిటైర్డ్ కార్మికులు వారి కుటుంబ సభ్యులు ఈ సూపర్ స్పెషాలిటీ మెడికల్ క్యాంపులను కూడా సద్వినియోగం




చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమానికి హాజరైన మొత్తం 85 మందికి నిష్ణాతులైన మా ఈఅబశ్రీశ్రీఎన్‌టి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి వారి సిబ్బందిచే అధునాతన ఆడియోమెట్రి నియోనేటల్ స్క్రినింగ్ పరికరాలచే చెవి ముక్కు గొంతు పరీక్షలు నిర్వహించి సూచనలు చేశారు. ఓ.కాళేశ్వరరావు, కే.ఎస్.విశ్వమేధి, ఈఅబశ్రీశ్రీఎన్‌టి స్పెషలిస్ట్ ఎం.శశికిరణ్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ డి.లలిత, మా ఈఅబశ్రీశ్రీఎన్‌టి ఆసుపత్రి సిబ్బంది, మెయిన్ ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ లు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# సలవాది విజయ్ కుటుంబాన్ని పరామర్శించిన మద్దెల బృందం



**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, మహా:** ప్రముఖ సంగీత కళాకారుడు సలవాది విజయ్ సతీమణి దివంగత సరిత అకాల మృతి పట్ల అభ్యుదయ కళా సేవా సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ సంతాపం వ్యక్తం చేశారు. రామ్ నగర్ లో ఉన్న సలవాది విజయ్ గృహానికి శనివారం మద్దెల బృందం వెళ్లి మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి ఆదరించి ఓదార్చారు. కార్యక్రమంలో ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ తో పాటు గొల్లపల్లి దయానందరావు, అభ్యుదయవాది తెలంగాణ ప్రజా సమితి నాయకులు మల్లెల రామనాథం, సలవాది విజయ్ వారి అన్నలు బ్రదర్ డేనియల్, బ్రదర్ రాజన్, సింగరేణి ట్రేడ్ యూనియన్ నాయకులు పురుషోత్తం, హైదరాబాదు నుండి విచ్చేసిన వర్తమాన సినీ సంగీత దర్శకులు కొడ ముంజ మోహన్, అభినవ్ లు పాల్గొనగా హైదరాబాదు నుండి ప్రముఖ సినీ సంగీత దర్శకులు ఘంటాడి కృష్ణ, కొత్తగూడెం ప్రముఖ సంగీత దర్శకులు మారపాక కృష్ణస్వామి, అపరబాలు అల్లి శంకర్ లు సరిత అకాల మృతి పట్ల సంతాపాన్ని తెలియజేశారు.

# ప్రజల అభ్యున్నతికి ప్రజా ప్రభుత్వం కృషి

## మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి



**ఖమ్మం/ఏదులాపురం,మహా :** పేద ప్రజల అభ్యున్నతికి కృషి చేస్తున్న ప్రజా ప్రభుత్వానికి ప్రజలు అండగా నిలవాలని రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు.మంత్రి పొంగులేటి శనివారం ఏదులాపురం మున్సిపాలిటీలో పర్యటించి బారుగూడెంలో 24 లక్షల 27 వేల రూపాయలతో, గొల్లగూడెంలో 37 లక్షల 20 వేల రూపాయలతో, నాయుడు పేటలో 44 లక్షల 50 వేల రూపాయలతో, నడిమితండ లో 77 లక్షల 10 వేల రూపాయలతో, జలగం నగర్ లో 29 లక్షల 30 వేల రూపాయలతో, ఆటోనగర్ లో 17 లక్షల 20 వేల రూపాయలతో నిర్మించనున్న సీసీ రోడ్డు, డ్రైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేసారు. అలాగే నాయుడు పేటలో 26 లక్షల 30 వేల రూపాయలతో చేపట్టిన కమ్యూనిటీ హాల్ పునరుద్ధరణ పనులను, మహబూబాబాద్ క్రాస్ రోడ్డు జంక్షన్ వద్ద 7 లక్షల 40 వేల రూపాయలతో నిర్మించనున్న బస్ షెల్టర్ నిర్మాణ పనులకు, 24 లక్షల 30 వేల రూపాయలతో చేపట్టిన మహబూబాబాద్ క్రాస్ రోడ్డు జంక్షన్ అభివృద్ధి నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపనలు చేసారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం వచ్చిన రెండు సంవత్సరాల కాలంలో ఏదులపురం మున్సిపాలిటీ 19వ వార్డు గొల్లగూడెంలో 42 కోట్ల 26 లక్షల రూపాయలతో 14 అభివృద్ధి పనులు, పెద్దతండ గ్రామపంచాయతీలో అభివృద్ధికి సుమారు 14 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేశామని అన్నారు. గత పాలకుల హయాంలో ప్రజలకు అవసరమైన మౌళిక వసతుల కల్పన పనులు చేయకుండా నిర్లక్ష్యం చేశారని అన్నారు. రాబోయే సంవత్సరం కాలంలో ఏదులాపురం మున్సిపాలిటీ ను మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతామని అన్నారు. మున్నేరు భారీ వరదల నేపథ్యంలో ఇక్కడి ప్రజలు ఇబ్బందులు పడ్డారని, వర్షాకాలం నాటికి మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మిస్తామన్నారు. 20 ఏళ్లుగా ఆటోనగర్ ప్రాంతంలో మౌళిక వసతుల కల్పన లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. వారం రోజుల వ్యవధిలో మరో 2 రోడ్లు ఆటోనగర్ కు మంజూరు చేస్తామని, ప్రతి రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేసే బాధ్యత తాను తీసుకున్నట్లు మంత్రి తెలిపారు. పేదలకు అండగా ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని, ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి మాట నెరవేరుస్తున్నామని అన్నారు. మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, పేదలకు సన్న బియ్యం సరఫరా, నూతన రేషన్ కార్డులు పంపిణీ చేశామని అన్నారు. గత పాలకులలకు పేదలకు ఇండ్లు అందించాలనే ఆలోచన రాలేదని , ఇందిరమ్మ ప్రభుత్వం మొదటి విడతలో 4.5 లక్షలు ఇండ్లు మంజూరు చేసిందని, రాబోయే మూడు విడతలలో అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు రాజకీయాలకతీతంగా అందిస్తామని, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రతి సోమవారం ఇంటి నిర్మాణ పురోగతి ఆధారంగా నిధులు విడుదల చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ హరినాథ్ బాబు, ఆర్ అండ్ బి ఎస్ ఈ యాకోబు, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, ఖమ్మం రూరల్ మండల తహసిల్దార్ రాంప్రసాద్, మునిసిపల్ కమీషనర్ ఆళ్ళ శ్రీనివాస్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సింగవరం బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలి




**మహా దుమ్ముగూడెం:** మండల పరిధిలోని సింగవరం బ్రిడ్జి నిర్మాణాన్ని చేపట్టాలని 6 సంవత్సరాల క్రితం నిర్మించిన ఈ బ్రిడ్జి నిర్మాణం అధిక వర్షాలు, వరదలతో పూర్తిగా ధ్వంసం అయిందని అధికారుల తీరుతూ మండిపడుతూ సిపిఎంఎల్ ప్రజాపంతా పార్టీ నాయకులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా డివిజన్ నాయకులు సాయన్న మాట్లాడుతూ.. ఎన్ లక్ష్మీపురం సింగవరం నిమ్మలగూడెం వైట్నగరం గ్రామల మధ్య గత బిఆర్ఎస్ ప్రభుత్వం నిర్మించిన ఈ బ్రిడ్జి నిర్మాణం అదే ప్రభుత్వంలో కూలిపోయిందని అప్పుడున్న మంత్రులు ఎమ్మెల్యేలు శంకుస్థాపనలో హామీలు తప్ప జరిగిందేమీ లేదని ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అయినా ఈ బ్రిడ్జి నిర్మాణం చేపట్టి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పాయం శివ ప్రసాదు భద్రయ్య వెంకటేశ్వర్లు హరిబాబు వీరన్న శివ తదితరులు పాల్గొన్నారు.

# ఉరి వేసుకుని వ్యక్తి మృతి

**మహా దుమ్ముగూడెం:** మద్యం మత్తులో చెట్టుకు ఉరివేసుకొని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన దుమ్ముగూడెం గ్రామంలో చోటు చేసుకుంది. ఈ సంఘటన సంబంధించిన పోలీసులు అందించిన వివరాల ప్రకారం.. దుమ్ముగూడెం గ్రామానికి చెందిన ఏనగంటి శివకుమార్ (30) కూలి పని చేస్తూ ఉంటాడు మద్యం అలవాటు ఉన్న శివకుమార్ బుధవారం రోజున ఇంటి నుండి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. కుటుంబ సభ్యులు అతని ఆచూకీ కోసం ఎంతగా వెతికినా దొరకకపోగా శనివారం గోదావరి కట్టకి పవర్ ప్లాంట్ సమీపంలోనే చెట్టుకు ఉరేసుకొని బలవన్మరణానికి పాల్పడ్డాడు. మద్యం మత్తులోనే ఆత్మహత్య చేసుకున్నట్లు తెలుస్తుంది తండ్రి చంద్రం ఫిర్యాదు మేరకు ఎస్సై గణేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.




## పాత్రికేయ విలువలకు నిలువెత్తు ప్రతీక లక్ష్మణ రావు

**ఖమ్మం, మహా:** జర్నలిస్టుల గౌరవం, హక్కులు,సంక్షేమం కోసం జీవితాంతం పోరాడిన సీనియర్ పాత్రికేయుడు,ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ వ్యవస్థాపక సభ్యులు టీ.కే. లక్ష్మణ రావు సంస్మరణ సభను తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్ -- హెచ్-2843) ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శనివారం స్థానిక ప్రెస్ క్లబ్ లో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు అంతోటి శ్రీనివాస్ అధ్యక్షత వహించారు.సభ ప్రారంభంలో లక్ష్మణ రావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించి, ఆయన ఆత్మశాంతి కోసం రెండు నిమిషాలు మౌనం పాటించారు.ఈ సందర్భంగా టిడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు టి.సంతోష్ చక్రవర్తి, కార్యదర్శి నానబాల రామకృష్ణ లు మాట్లాడుతూ, లక్ష్మణ రావు మృతి జర్నలిస్టు సమాజానికి తీరని లోటని అన్నారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం, హక్కుల సాధన కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని, ఆయన పోరాట పటిమ టిడబ్ల్యూజేఎఫ్‌కు ఎప్పటికీ మార్గదర్శకమని పేర్కొన్నారు.ఉదయం, వార్త, సాక్షి వంటి ప్రధాన పత్రికల్లో పనిచేసిన సీనియర్ పాత్రికేయుడిగా లక్ష్మణ రావు చిన్న--పెద్ద తేడా లేకుండా అందరితో స్నేహంగా మెలిగేవారని వక్తలు గుర్తు చేశారు.తెలుగు భాషపై అపారమైన పట్టు, వృత్తిలో ఎంత ఒత్తిడి ఉన్నా చిరునవ్వుతో వ్యవహరించే వ్యక్తిత్వం ఆయన ప్రత్యేకతలని కొనియాడారు.జర్నలిస్ట్స్ ఫెడరేషన్ స్థాపనలో ఆయన పోషించిన పాత్ర రాబోయే తరం జర్నలిస్టులకు ఆదర్శమని తెలిపారు.ఈ సంతాపసభలో టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి కుంభం రవికుమార్, టీబీజేఏ జిల్లా అధ్యక్షుడు వందనపు సామ్రాట్ గుప్తా, వీడియో గ్రాఫర్స్ జిల్లా అధ్యక్షుడు అమరబోయిన ఉపేందర్, జిల్లా కోశాధికారి అర్వపల్లి నగేష్, టిడబ్ల్యూజేఎఫ్ నగర అధ్యక్షుడు గంటెల కుమార్,టీబీజేఏ నగర అధ్యక్షుడు ఎలుగోటి వెంకట్, ప్రెస్ క్లబ్ కోశాధికారి కొదుమూరి భద్రయ్య, నగర కార్యవర్గ సభ్యుడు చిన్నంశెట్టి రాంబాబు తదితరులు పాల్గొని టీ.కే. లక్ష్మణ రావుకు ఘనంగా నివాళులర్పించారు.



# సంతూర్ వారి సౌజన్యంతో ఘనంగా ముగ్గుల పోటీలు

**నేలకొండపల్లి, మహా:** మండల పరిధిలోని కోరట్లగూడెం గ్రామంలో వాసవి క్లబ్ భక్త రామదాసు కపుల్స్ నేలకొండపల్లి అధ్యక్షులు దోస్పాటి కల్పన అధ్యక్షతన సంక్రాంతి ముగ్గుల పోటీలు అంగరంగ వైభవంగా ఆంజనేయ స్వామి దేవాలయంలో నిర్వహించడం జరిగింది. ముగ్గుల పోటీలో 65 మంది మహిళలు,వసుంధర కాలేజీ నుంచి 15 మంది మొత్తం 80 మంది మహిళలు పాల్గొనడం జరిగింది.ఈ కార్యక్రమానికి సంతూర్ వారి సౌజన్యంతో ఉదయ సాయి ఏజెన్సీ ప్రోపరేటర్ మాటూరి సుబ్రహ్మణ్యం సంతూర్ ప్రొడక్ట్స్ అందజేయడం జరిగింది.ఫస్ట్ ప్రైజ్ గెలుపొందిన ఆర్ సుస్మితా రాణి కి ఇంటర్నేషనల్ కార్పొరేటు అడ్మినిస్ట్రేషన్ వైస్ ప్రెసిడెంట్ రేగూరి హనుమంతరావు, న్యాయ నిర్ణీత ఇంటర్నేషనల్ డైరెక్టర్ అడ్వకేట్ కొత్త వెంకటేశ్వరరావు చేతుల మీదుగా బహుమతులు అందజేయడం జరిగింది. రెండవ బహుమతి పి భవాని ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ గోళ్ళ రాధాకృష్ణమూర్తి , ఏఎస్ఐ మల్లయ్య గార్ల చేతుల మీదగా అందజేయడం జరిగినదిమూడవ బహుమతి గెలుపొందిన.టీ.రోజా కు ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ వర్కింగ్ ప్రెసిడెంట్ రేగూరి వాసవి, కోరట్లగూడెం గ్రామ సర్పంచ్ కొత్తపల్లి త్రివేణి చేతులమీదుగా బహుమతులు అందించడం జరిగింది. కన్సిలేషన్ బహుమతులు పదిమందికి రీజియన్ చైర్మన్ గోళ్ళ నరసింహారావు,జోన్ చైర్మన్ డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, ఫాస్ట్ ప్రెసిడెంట్స్ బోనగిరి రామశాసయ్య,దోసపాటి చంద్రశేఖర్,కొత్త అరుణ, తెల్లాకుల అశోక్,జయశ్రీ కొత్త నవ్య,షరాబు పవన్, అత్తులూరి నాగలక్ష్మి,స్వాతి,స్రవంతి, కళ్యాణి చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు, కొత్తపల్లి సుబ్బయ్య,వార్డ్ మెంబర్స్,వసుంధర కాలేజీ టీచర్స్,ఆంజనేయ స్వామి దేవాలయం చైర్మన్ తదితరులు పాల్గొన్నారు.




## మున్సిపల్ ఎన్నికల శంఖారావం..

**ఖమ్మం, మహా:** హైదరాబాద్‌లో ఉమ్మడి ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ ముఖ్య నేతలతో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాజీ మంత్రి హరీష్ రావు శనివారం కీలక సమావేశం నిర్వహించారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ అనుసరించాల్సిన వ్యూహాలపై దిశానిర్దేశం చేశారు. క్షేత్రస్థాయి లో పార్టీ బలోపేతం, కార్యకర్తలకు అండగా ఉండటంపై చర్చ.కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని పిలుపు. ఈ సమావేశంలో పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి , భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రేగా కాంతారావు తదితరులు పాల్గొన్నారు.



# సంక్రాంతి వేడుకల్లో ప్రియదర్శిని విద్యార్థుల సందడి



**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, మహా:** ప్రియదర్శిని డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో శనివారం సంక్రాంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో భాగంగా విద్యార్థినీ విద్యార్థుల కోసం పలు సాంస్కృతిక పోటీలు నిర్వహించగా విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేశారు. విద్యార్థినిలకు రంగోలి, కోలాటం, గ్రూప్ డాన్స్ పాటలు, విద్యార్థులకు క్రికెట్, కబడ్డీ, పతంగులు పోటీలు నిర్వహించబడ్డాయి. ఈ పోటీలలో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ చైర్మన్ డాక్టర్ కాటేపల్లి నవీన్ బాబు మాట్లాడుతూ సంక్రాంతి వంటి సంప్రదాయ పండుగలను విద్యార్థులతో కలిసి జరుపుకోవడం ద్వారా మన సంస్కృతి విలువలు మరింత బలపడతాయని ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థులలో సృజనాత్మకత, ఐక్యత పెంపొందిస్తాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న షి టీం యస్సై రమాదేవి మాట్లాడుతూ ప్రస్తుత పోటీ ప్రపంచం లో విద్యార్థులు కేవలం విద్యలోనే కాకుండా సాంస్కృతిక సామాజిక రంగాలలో కూడా ప్రతిభ చూపినప్పుడే సంపూర్ణ వ్యక్తిత్వ వికాసం సాధ్యం అవుతుందని ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థులు కోసం నిర్వహించటాన్ని ప్రియదర్శిని యాజమాన్యాన్ని అధ్యాపక బృందాన్ని అభినందించారు. కళాశాల డైరెక్టర్ కళాశాల డైరెక్టర్ శ్రీరామనేని చలపతిరావు, ప్రిన్సిపల్ డాక్టర్ నయీమ్ పాష మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థులలో నాయకత్వ లక్షణాలను సామాజిక బాధ్యతను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. వైస్ ప్రిన్సిపాల్ రాయల వివేక్, పిడి కాశిమల్ల రమేష్, అధ్యాపకులు జ్యోతి, మాధురి, భారతి, షర్మిల, బద్రు, శ్రీనివాస్, వేణు, రఫీ విద్యార్థులు పాల్గొన్నారు.










మహా పత్రిక
ANN తెలుగు



# అంబరాన్ని అంటిన సంక్రాంతి సంబరాలు

## యూనివర్సల్ విద్యాలయంలో ఘనంగా జరిగిన ముందస్తు సంక్రాంతి వేడుకలు

### పెద్ద ఎత్తున పాల్గొన్న విద్యార్థినులు

**తల్లాడ, జనవరి 10 (మహా):** స్థానిక యూనివర్సల్ ఇంగ్లీష్ మీడియం విద్యాలయం నందు ముందస్తు సంక్రాంతి వేడుకలు పెద్ద ఎత్తున నిర్వహించారు, ఈ సందర్భంగా స్కూల్ కరస్పాండెంట్ టికె ప్రసన్నన్ మాట్లాడుతూ భారత దేశ సంప్రదాయ పండుగలలో సంక్రాంతి అత్యంత పవిత్రమైన, ఆనందభారతమైన పండగ అని, పంట చేతికొచ్చిన సంతోషాన్ని పంచుకునే ఈ పండగ రైతుల శ్రమకు గౌరవం తెలిపే మహోత్తర సందర్భం. ప్రకృతిలో మన అనుబంధాన్ని గుర్తుచేసే పండుగగా సంక్రాంతి నిలుస్తుందని. ఈ పండగ మనకు కష్టపడే తత్వం, సహనం, ఐక్యత, వంటి విలువలను నేర్పుతుంది. కుటుంబ సభ్యులతో కలిసి గడపటం పెద్దలను గౌరవించడం, చిన్నారులలో మంచి సంస్కారాలను పెంపొందించడం వంటి మంచి లక్షణాలు వంటి లక్షణాలు పండగ ద్వారా మనకు కనిపిస్తాయి అని ఈ సందర్భంగా తెలియజేశారు. అనంతరం విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు, పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతుల ప్రధానం చేశారు. ఈ వేడుకలలో టికే మేరీ సోఫియా, ఉపాధ్యాయులు, ద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## సమాజానికి మార్గదర్శకులుగా జర్నలిస్టులు ఉండాలి

### చర్ల సిఐ రాజువర్మ



**చర్ల మహా:** ప్రజా సమస్యలను వెలికి తీస్తూ, సమాజ శ్రేయస్సు కోసం కృషి చేస్తున్న జర్నలిస్టులు సమాజానికి మార్గదర్శకులుగా ఉండాలని చర్ల సిఐ ఏ రాజువర్మ సూచించారు. శనివారం మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ లో మన తెలంగాణ దినపత్రిక నూతన సంవత్సర (2026) క్యాలెండర్ ను ఎస్సైలు ఆర్ నర్సిరెడ్డి, పి కేశవ్ లతో కలిసి సీఐ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీఐ రాజువర్మ మాట్లాడుతూ జర్నలిస్టులు సమాజ శ్రేయస్సు కోసం కృషిచేస్తూ, ప్రజా సమస్యల పరిష్కారాలలో ప్రభుత్వాలను జవాబుదారీగా చేయడం, అవినీతిని బయట పెట్టడం ద్వారా సమాజానికి మార్గదర్శకులుగా ఉంటారని అన్నారు. ప్రజలకు ముఖ్యమైన వార్తలు సంక్లిష్ట సమస్యలను అర్థమయ్యేలా వివరించి సరైన నిర్ణయాలు తీసుకునేలా సమాచారం అందించడంలో జర్నలిస్టుల పాత్ర కీలకమని అన్నారు. అలాగే ప్రభుత్వ విధానాలను ప్రజలకు చేరవేయడం, ప్రజల అభిప్రాయాలను ప్రభుత్వానికి తెలియజేయడం ద్వారా సమాజంలో జర్నలిస్టులు ప్రత్యేక గుర్తింపు పొందుతార

## గ్రామీణ యువత క్రీడల్లో రాణించాలి



**మహా దుమ్ముగూడెం:** గ్రామీణ ప్రాంతంలోని యువత క్రీడలలో రాణించి ఈ ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని భద్రాచలం బార్ అసోసియేషన్ అధ్యక్షులు మాజీ ఏపీపీ కోటా దేవదానం అన్నారు. మండల పరిధిలోని చెరుపల్లి గ్రామంలో 3 రోజులపాటు కె.వి ఫౌండేషన్ ఆధ్వర్యంలో యువత నిర్వహించిన వాలీబాల్ పోటీలు ముగిసాయి. ఈ పోటీల్లో మొదట బహుమతిగా మారేడుబాక జట్టు, రెండో బహుమతిగా కోయ నర్సాపురం జట్టు, మూడో బహుమతిగా అంజుపాక జట్టు విజేతగా నిలిచాయి గెలుపొందిన వారికి నగదు తో పాటు ట్రోపీలను నిర్వహకులు అందించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య అతిథులు క్రీడాకారులు ఉద్దేశించి మాట్లాడుతూ.. ఏజెన్సీ ప్రాంతంలోని గ్రామీణ యువత క్రీడల్లో రాణిస్తే మంచి అవకాశాలు ఉన్నాయని యువత చెడు వ్యసనాలకి లోనవ్వకుండా చదువు క్రీడల్లో రాణించి మన ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. అనంతరం నూతనంగా ఎన్నికైనటువంటి సర్పంచులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ దుర్గమ్మ ఉపసర్పంచ్ కుమారి ఏజెన్సీ పటేల్ పరిషత్ అధ్యక్షులు ఆదినారాయణమూర్తి ఏవీఎస్పీ ఉపాధ్యక్షులు కామరాజు ఆదివాసి నాయకులు రామకృష్ణ కుంద శ్రీను ధర్మరాజు గుర్రం వీరభద్రం ముదరాజు సీతయ్య రామచంద్రయ్య ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీతోనే గ్రామాల అభివృద్ధి

## నూతన పంచాయతీ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే తెల్లం



**మహా దుమ్ముగూడెం:** కాంగ్రెస్ పార్టీ తోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని దానికి ప్రభుత్వం కట్టబడి ఉందని భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకటరావు అన్నారు శనివారం మండల పరిధిలోని నారాయణరావుపేట నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని స్థానిక సర్పంచ్ కల్లూరి ఆదినా రాయణ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పల్లెలైనా పట్టణాల అభివృద్ధయినా కాంగ్రెస్‌తోనే సాధ్యమని పేదల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథల అమలుచేస్తుందని అన్నారు. నూతనంగా ఏర్పాటుచేసిన గ్రామపం చాయతీ భవనంలో సర్పంచ్ ఆదినారా యణను ఆసీనులు చేసి శుభాకాంక్షలు తెలిపా రు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వివేక్ రామ్, పంచాయతీరాజ్ శ్రీరామ్, ఉప సర్పంచ్ రాదా పంచాయతీ కార్యదర్శి సురేందర్ సర్పంచ్ నాగయ్య నాయకులు వేణు శ్రీను వెంకటేష్ గుర్రం వీరభద్రం శేఖర్ శ్రీకాంత్ తోట రమేష్ పంచాయతీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.





# సెమీస్‌కు చేరిన టాప్ జట్లు

**పినపాక,మహా:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలంలోని ఏడూళ్ల బయ్యారం గ్రామంలో పాఠశాల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 69వ అండర్ 17 జాతీయ కబడ్డీ పోటీలు చివరి అంకానికి చేరుకున్నాయి. దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాలు, విద్యా విభాగాల నుంచి వచ్చిన ప్రతిభావంతమైన జట్లు పోటీప డుతూ అభిమానులకు ఉత్కంం భరిత క్రీడానుభూతిని అందిస్తున్నాయి. శనివారం ఉదయం జరిగిన ప్రీ క్వార్టర్ ఫైనల్స్‌లో ఎనిమిది మ్యాచ్‌లు జరిగాయి. తొలి మ్యాచ్‌లో పంజాబ్ జట్టు విద్యా భారతి జట్టుపై 57--56 స్వల్ప తేడాతో విజయం సాధించింది. రెండో మ్యాచ్‌లో తెలంగాణ జట్టు కేరళపై 62--44తో ఆధిపత్యం చూపింది. మూడో మ్యాచ్‌లో ఉత్తరప్రదేశ్ జట్టు ఆంధ్రప్రదేశ్‌పై 70--44తో ఘన విజయం నమోదు చేసింది. నాలుగో మ్యాచ్‌లో పుదుచ్చేరి జట్టు గుజరాత్‌పై 49--44తో గెలిచింది.ఐదో మ్యాచ్‌లో రాజస్థాన్ జట్టు మణిపూర్‌పై 55--37తో విజయం సాధించగా, ఆరో మ్యాచ్‌లో కర్ణాటక జట్టు సీబీఎస్ఈపై 63--44తో గెలుపొందింది. ఏడో మ్యాచ్‌లో హర్యానా జట్టు మధ్యప్రదేశ్‌పై 67--33తో స్పష్టమైన ఆధిక్యం సాధించింది. ఎనిమిదో మ్యాచ్‌లో తమిళనాడు జట్టు మహారాష్ట్రపై 53--40తో విజయం సాధించి క్వార్టర్ ఫైనల్స్‌కు అర్హత పొందింది.మధ్యాహ్నం జరిగిన క్వార్టర్ ఫైనల్స్‌లో మరింత ఉత్కంఠ నెలకొంది. పంజాబ్‌తో జరిగిన పోరులో తెలంగాణ జట్టు 68--46తో గెలిచి సెమీఫైనల్‌కు దూసుకెళ్లింది. పుదుచ్చేరిపై ఉత్తరప్రదేశ్ జట్టు 69--45తో విజయం సాధించి సెమీస్ బెర్త్ ఖరారు చేసుకుంది. తమిళనాడు--హర్యానా మధ్య జరిగిన మ్యాచ్‌లో హర్యానా జట్టు 51--50తో స్వల్ప తేడాతో గెలిచి సెమీఫైనల్‌కు చేరుకుంది.ఈ పోటీల్లో ఆటగాళ్ల వేగం, రైడింగ్ నైపుణ్యం, డిఫెన్స్ సమన్వయం ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. స్థానికులు పెద్ద సంఖ్యలో హాజరై జట్లకు ఉత్సాహం అందించారు. ఆదివారం సెమీఫైనల్, ఫైనల్ మ్యాచ్‌లు జరగనున్న నేపథ్యంలో అభిమానుల్లో ఆసక్తి మరింత పెరిగింది.





# అంబరాన్ని అంటిన సంక్రాంతి సంబరాలు

**బూర్గంపహాడ్ మహా:** బూర్గంపహాడ్ మండల కేంద్రంలోని న్యూ సెంచరీ హై స్కూల్లో అంబరాన్ని అంటిన సంక్రాంతి సంబరాలు శనివారం పాఠశాల ఆవరణలో కరస్పాండెంట్ ఆశిక్ లైక్ ఆధ్వర్యంలో సంక్రాంతి శోభ ఉట్టిపడేలా కొబ్బరి ఆకులతో చెరుకుగడలతో సుందరంగా అలంకరించారు. తెలుగువారి సంస్కృతి సాంప్రదాయాలు లో భాగంగా సంక్రాంతి కి ముగ్గులు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయి. అదే ముగ్గులు పాఠశాల ఆవరణలో విద్యార్థినీలు గ్రూపులుగా రంగు రంగుల రంగవల్లికలతో అలంకరించారు .గొబ్బెమ్మలతో, కుండమీద పాలమీగడ పొంగు చెరుకు గడల తో గాలిపటాలతో అందంగా అలంకరించారు. ముగ్గుల పోటీల లో పోటాపోటీగా పాల్గొన్న విద్యార్థినీలకు ప్రత్యేక బహుమతులు అందించారు. వి విద్యార్థులు వివిధ వేషధారణలతో అలరించారు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ ,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.





# రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పటిష్ట చర్యలు చేపట్టాలి

**ఖమ్మం,మహా:** రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పటిష్ట చర్యలు చేపట్టాలని తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు. శనివారం ఖమ్మం జిల్లా రవాణా శాఖ అధికారి ధర్మపురి జగదీష్ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ను మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ జాతీయ రహదారి భద్రత మహోత్సవాలు పై అవగాహన కార్యక్రమాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టిఏ నెంబర్ గజ్జెల్లి వెంకన్న, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ లు దినేష్, స్పాట్కస్ తదితరులు ఉన్నారు.



# రైతు గుర్తింపు కార్డుకు ఆన్‌లైన్ చేసుకోవాలి: ఏవో

**కారేపల్లి, మహా :** భూమి పట్టాదార్ పాసు పుస్తకం కలిగిన రైతులు తప్పసరిగా రైతు గుర్తింపు కార్డుకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి బీ.అశోక్‌కుమార్ తెలిపారు. అన్ లైన్ దరఖాస్తుకు ఆదివారం తుది గడువు అని తెలిపారు. రైతులు పట్టాదార్ పాసు పుస్తకం, ఆధార్ కార్డు జిరాక్స్‌లతో పాటు ఆధార్‌కు అనుసంధానించిన సెల్ పోన్ ను సమీపంలోని మీ సేవ సెంటర్‌కు వెళ్ళి రైతు



# సలామ్... పారిశుద్ధ కార్మికుడా!





**పినపాక,మహా:** అండర్--17 జాతీయ బాలుర కబడ్డీ పోటీలు పినపాక మండలం ఈ బయ్యారం గ్రామపంచాయతీ పరిధిలోని జిల్లా పరిషత్ పాఠశాల గ్రౌండ్‌లో ఉత్సాహంగా కొనసాగుతున్నాయి. దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన యువ క్రీడాకారులు పాల్గొంటున్న ఈ ప్రతిష్టాత్మక పోటీల విజయవంతమైన నిర్వహణలో పంచాయతీ కార్మికుల సేవలు కీలకంగా నిలుస్తున్నాయి. గ్రౌండ్ పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా వారు చేస్తున్న కృషి అందరి ప్రశంసలను అందుకుంటోంది. పోటీలు జరుగుతున్న గ్రౌండ్‌తో పాటు దాని చుట్టుపక్కల సుమారు ఎనిమిది కిలోమీటర్ల మేర పరిసరాలను చెత్త లేకుండా శుభ్రంగా ఉంచేందుకు పంచాయతీ కార్మికులు నిరంతరం శ్రమిస్తున్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఎక్కడా చెత్త కనిపించకుండా చర్యలు తీసుకుంటూ, పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు. ఆటగాళ్లు, అధికారులు, ప్రేక్షకులు అధికంగా వచ్చే ప్రదేశాల్లో చెత్త కుప్పలు ఏర్పడకుండా వెంటనే తొలగిస్తూ శుభ్రతను కాపాడుతున్నారు.
ప్రత్యేకంగా క్రీడాకారులు భోజనం చేసిన అనంతరం ఉపయోగించిన ప్లేట్లు, గ్లాసులు తదితరాలను సేకరించి శుభ్రం చేయడంలో కార్మికులు చూపుతున్న నిబద్ధత ప్రశంసనీయం. ప్లాస్టిక్ వ్యర్థాలు చెల్లాచెదురుగా పడకుండా వేరు చేసి తొలగించడం, తడి--పొడి చెత్తను వర్గీకరించడం వంటి చర్యలతో 'క్లీన్ అండ్ గ్రీన్ల వాతావరణాన్ని సృష్టిస్తున్నారు. దీనివల్ల క్రీడాకారులు ఆరోగ్యకరమైన వాతావరణంలో పోటీల్లో పాల్గొనే అవకాశం కలుగుతోంది. గ్రౌండ్ పరిసరాల్లో ఎక్కడా దుర్వాసన లేకుండా, పరిశుభ్రమైన వాతావరణం ఉండటం వల్ల గ్రామానికి మంచి పేరు వస్తోందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. పెద్ద ఎత్తున జరుగుతున్న జాతీయస్థాయి క్రీడా పోటీల్లో పరిశుభ్రతకు ఇంత ప్రాధాన్యం ఇవ్వడం ఆదర్శంగా నిలుస్తోందని వారు పేర్కొంటున్నారు. పంచాయతీ అధికారులు కూడా కార్మికుల కృషిని అభినందిస్తూ, అవసరమైన పరికరాలు, వనరులు అందిస్తూ సహకరిస్తున్నారు. మొత్తంగా, అండర్--17 జాతీయ బాలుర కబడ్డీ పోటీల విజయవంతమైన నిర్వహణకు పంచాయతీ కార్మికుల సేవలు మరువలేనివి. వారి అంకితభావం వల్ల ఈ బయ్యారం గ్రామం 'శుభ్రత--క్రీడా సంస్కృతి'కి నిలువెత్తు నిదర్శనంగా నిలుస్తోంది.

## 63 మందిపాల్గొంటారు: ఎంపీ ఓ వెంకటేశ్వరరావు

జాతీయస్థాయి కబడ్డీ పోటీల నిర్వహణ అనగానే శుభ్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని మండల ప్రజా పరిషత్ కార్యాలయం నిర్వహించుకున్నాం. జిల్లా కలెక్టర్, డిపిఓ ఆదేశాలు సారం గౌరవ ఎంపీడీవో సంకీర్త్, 23 గ్రామ పంచాయతీల నుండి 60 మందికి పైగా గ్రామపంచాయతీ కార్మికులు నిరంతరం శుభ్రత పనులు చేపడుతున్నారు. తమ కార్యాలయానికి ఇంత మంచి పేరు వస్తుందంటే మా కార్మికుల కృషి ఎన్నడు మరువలేము. ప్రత్యేక టీములుగా విభజించి పంచాయతీ కార్మికులు సేవలు అందించేలా సెక్రటరీలు చూస్తున్నారు.

# ఆరోగ్య సూత్రాలతో ఆకట్టుకున్న ముగ్గుల పోటీ



**సత్తుపల్లి,జనవరి 10:మహా:** మండల పరిధిలోని గంగారం గ్రామం దాసరి వీరారెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన సంక్రాంతి సంబరాలలో భాగంగా దాసరి వీరారెడ్డి జ్ఞాపకార్థం వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. తాన్ల సొల్యూషన్స్ అధినేతలు దాసరి ఉదయ్ కుమార్ రెడ్డి, మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు ఘనంగా సాగాయి. ఈ సంబరాల్లో భాగంగా క్రీడలు, ముగ్గుల పోటీలు, గాలిపటాల పోటీలు వంటి అనేక కార్యక్రమాలను నిర్వహించారు. ఇందులో భాగంగా శనివారం ముగ్గుల పోటీలు నిర్వహించగా మొత్తం 84 మంది పోటీదారులు పాల్గొన్నారు. "మీ ఆరోగ్యం మీ చేతుల్లో"అనే నినాదం ఆధారంగా నిర్వహించిన ముగ్గుల పోటీలో పాల్గొన్న ప్రతి ఒక్కరూ తమ ప్రతిభను రంగవల్లుల రూపంలో అద్భుతంగా ప్రదర్శించారు. ఆరోగ్యం, శుభ్రత, మంచి అలవాట్లు వంటి అంశాలను కళాత్మకంగా చూపిస్తూ ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. ఈ పోటీల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ విభాగాలుగా విజేతలను ఎంపిక చేసి బహుమతులు అందజేశారు. ప్రథమ బహుమతిని నైనవరపు కృష్ణవేణి, కోటమర్తి శివపార్వతి సాధించి మొదటి విజేతలుగా నిలిచారు. వారి ప్రతిభను నిర్వాహకులు ప్రశంసిస్తూ అభినందించారు. ఒక కాన్సెప్ట్‌ను ఎంచుకుని దానిని రంగవల్లి రూపంలో చూపించడం అద్భుతమని, నిర్వాహకులు కొనియాడారు. మొదటి బహుమతి సాధించిన ముగ్గు వీక్షకులకు ప్రత్యేక అనుభూతిని కలిగించిందని వారు పేర్కొన్నారు. పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరిని కన్సోలేషన్ బహుమతులతో గౌరవించారు. ప్రతి సంవత్సరం ఇలాంటి కార్యక్రమాలను నిర్వహిస్తూ గ్రామంలో సాంస్కృతిక చైతన్యం తీసుకొస్తున్న తాన్ల సొల్యూషన్స్ నిర్వాహకులకు ఈ సందర్భంగా పలువురు ధన్యవాదాలు తెలిపారు.






# మెరుగైన నైపుణ్యాలతోనే యువతకు అవకాశాలు

## భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్




**భద్రాద్రి బ్యూరో, మహా:** వృత్తి నైపుణ్యాలను ఎప్పటికప్పుడు మెరుగుపరుచుకుంటూ పోతేనే యువత తమ భవిష్యత్తును అభివృద్ధి పథంలోకి తీసుకురాగలరని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ తెలిపారు. శనివారం ఐడీఓసీ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో లెర్నెన్ ప్రైవేట్ లిమిటెడ్ వారిచే ఎంఆర్ఎఫ్ ప్రైవేట్ లిమిటెడ్ వారి ఎన్ ఎ ఎఫ్ ఎస్ స్కీమ్ ద్వారా అప్రెంటిస్‌షిప్ శిక్షణతో పాటు రేన్(మద్రాస్) లిమిటెడ్ సంస్థ ద్వారా సిఎన్ సి మిషన్లపై అప్రెంటిస్‌షిప్ బ్యాచిలర్ డిప్లొమా ఇన్-- వోకేషనల్ కోర్సుల్లో రెండు సంవత్సరాల శిక్షణ కోసం నిర్వహించిన ఓరియెంటేషన్ అండ్ సెలక్షన్ ప్రోగ్రామ్‌కు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. యువతకు అందుబాటులో ఉన్న ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. నైపుణ్యాలు ఉంటేనే ఉపాధి అవకాశాలు మెరుగవుతాయని యువతలో స్కిల్ డెవలప్‌మెంట్ పెంపొందించాలనే లక్ష్యంతోనే ఈ శిక్షణ కార్యక్రమాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ అప్రెంటిస్‌షిప్ శిక్షణలో ఉచిత శిక్షణతో పాటు స్టైపెండ్ సౌకర్యంతో పాటు 100 శాతం ప్లేస్‌మెంట్ సపోర్ట్ అందిస్తున్నట్లు వివరించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా మల్టీ స్కిల్స్ అవసరమని యువత నిరంతరం నేర్చుకునే దృక్పథాన్ని అలవర్చుకోవాలని కలెక్టర్ సూచించారు. యువత తమ లక్ష్యాలను సాధించి ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. ఈ నేపథ్యంలో తన చిన్ననాటి అనుభవాలను కలెక్టర్ గుర్తు చేసుకున్నారు. తాను పేద కుటుంబ నేపథ్యం నుంచి ఎదిగానని తెలిపారు. తన తండ్రి ఐటీఐ చదివారని కుటుంబంలో పెద్దగా చదువుకున్న వారు ఎవరూ లేరని అన్నారు. తాను ఈ స్థితికి చేరుకోవడానికి ఎన్నో పనులు చేశానని ఎంతో కష్టపడి చదివి ఈ స్థాయికి చేరుకున్నానని గుర్తు చేసుకున్నారు. ప్రతి ఒక్కరి జీవితంలో కష్టాలు ఉంటాయని వాటికి భయపడి ఒకేచోట కూర్చుంటే విజయం దక్కదని అన్నారు. కష్టాలను అధిగమించి ఓర్పుతో ముందుకు వెళ్లిన వారే విజయతీరానికి చేరుకుంటారని పేర్కొన్నారు. ఈ అప్రెంటిస్‌షిప్‌లో మంచిగా శిక్షణ తీసుకొని యువత ఉద్యోగాలను సాధించి జిల్లాకు తమ గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ సెలక్షన్ ప్రోగ్రామ్‌కు హాజరుకాలేకపోయిన అభ్యర్థుల కోసం జనవరి 21న మరోసారి ట్రైనింగ్ అండ్ సెలక్షన్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సెలక్షన్‌లో ఎంపిక కాలేకపోయినా అభ్యర్థులు నిరాశ చెందకుండా మరింతగా ప్రిపేర్ అయి భవిష్యత్తులో ఇంకా మంచి అవకాశాలను అందిపుచ్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్ఎఫ్ కంపెనీ సూపర్‌వైజర్ అమృత్ రాజు, రానే మద్రాస్ కంపెనీ నుండి రిక్రూట్‌మెంట్--అసిస్టెంట్ మేనేజర్ బిస్వజిట్ ఖుంటియా, ఎస్ ఈ ఆర్ ఎఫ్ నుండి బి.నీలయ్య, ఏపిఎంలు ఎల్.వెంకయ్య, జి. ప్రసాద్ రెడ్డి, ఏ.నాగేశ్వర రావు, ఈడియం కలెక్టరేట్ టెక్నికల్ విభాగం అధికారులు పాల్గొన్నారు.

# పండగ వేల.. బస్టాండ్ కళకళ

## గూడెం బస్టాండ్‌లో ప్రయాణికుల సందడి



**భద్రాద్రి బ్యూరో, మహా:** గత రెండు రోజుల నుండి కొత్తగూడెం బస్టాండ్ ప్రయాణికులతో కళకళలాడుతుంది. శనివారం సైతం బస్సు ప్రయాణికుల తాకిడి ఎక్కువైంది. సంక్రాంతి పండుగ హడావుడి మొదలు కావడంతో ప్రధానంగా నగరాల నుంచి పల్లెలకు వెళ్లే జనం బస్సుల కోసం క్యూ కట్టారు. గ్రామాలకు వెళ్లే ప్రయాణికులతో అటు రైల్వే స్టేషన్ల, ఇటు కొత్తగూడెం పాల్వంచ, భద్రాచలం బస్టాండ్లు రద్దీగా మారాయి. సంక్రాంతి పండగ పూట సొంత ఊర్లకు వెళ్లే ప్రయాణికులు బస్సుల కోసం పడిగాపులతో పాటు తీవ్ర ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రత్యేక బస్సులు నడపాల్సిన కొత్తగూడెం ఆర్‌టీసీ అధికారులు బస్సులు సమయానికి నడపక పోవడంతో జిల్లాల్లోని కొన్ని బస్టాండ్లు ప్రయాణికులతో రద్దీగా మారాయి. వచ్చిపోయే బస్సుల కోసం ప్రయాణికులు పరుగులు తీయడం, సీట్ల కోసం కుస్తీలు పడడం వంటి దృశ్యాలు కనిపించాయి. కాలేజీలకు, హాస్టళ్లకు, స్కూళ్లకు సెలవులు ప్రకటించడంతో ప్రయాణికుల రద్దీ పెరిగింది.





# ఉపాధి హామీ పథకాన్ని మోదీ ప్రభుత్వం నీరుగారుస్తోంది



**ఖమ్మం, మహా:** ఉపాధి హామీ పథకాన్ని మోదీ ప్రభుత్వం నీరుగారుస్తోంది అని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు మండి పడ్డారు. ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో డీ సీ సీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు మాట్లాడారు.మహాత్మా ఉపాధి హామీ పథకం పేరు మార్చడం పై మండిపడ్డారు..ఈ అబశ్రీశ్రీ పథకాన్ని బలహీన పరిచేందుకు మోదీ ప్రభుత్వం అబశ్రీశ్రీదశాబ్ది కాలంగా అనేక ప్రయత్నాలు చేసిందని ఆరోపించారు.. ఇటీవల ఈ చట్టంలో ఏకపక్షంగా మార్పులు చేయడంతో పాటు దేశంలో కోట్లాది మంది రైతులు,కార్మికులు,భూములేని వారి ప్రయోజనాలపై కేంద్ర ప్రభుత్వం దాడి చేసిందన్నారు..20 అబశ్రీశ్రీ ఏళ్ల క్రితం మన్మోహన్ సింగ్ ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు ఉపాధి హామీ పథకాన్ని పార్లమెంటు ఏకాభిప్రాయంతో ఆమోదించిన విషయాన్ని గుర్తు చేశారు..అదో విప్లవాత్మకమైన అడుగు అని, అత్యంత పేదలు, అణగారిన వారి జీవితాలకు ఉపాధి మార్గంగా నిలిచిందన్నారు.. మహాత్మా గాంధీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం స్థాపనకు అనుగుణంగా తీసుకొచ్చిన ఆ పథకాన్ని మోదీ ప్రభుత్వం అణచివేసిందని ఆరోపించారు..ఈ కార్యక్రమంలో నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి,వడ్డెబోయిన నరసింహారావు,మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దోబ్బల సౌజన్య,ఆర్.టి.ఏ మెంబర్ గజ్జెల వెంకన్న,సేవాదళ్ అధ్యక్షులు గౌస్, ఏలూరి రవి తదితరులు పాల్గొన్నారు.